# ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా...

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**చిట్యాల, మే 29 ( పిసిడబ్ల్యూ న్యూస్):** భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు నిర్వహించిన చిట్యాల మండలం యూత్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గండ్ర సత్యనారాయణ రావు మరియు భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండ శ్రీకాంత్ ఆదేశాల మేరకు చిట్యాల మండల యువజన అల్లకొండ కుమార్ ఆధ్వర్యంలో చిట్యాల మండల యూత్ కాంగ్రెస్ కమిటీ మరియు అన్ని గ్రామ కమిటీ అధ్యక్షుల నియామకాల.పత్రాలను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా అందజేయడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో రేవంత్ రెడ్డి నాయకత్వం బలపరుస్తూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా పనిచేయాలని పార్టీని బలోపేతం కోసం పనిచేయాలని రేపు రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎలక్షన్ లో యూత్ కాంగ్రెస్ ముందంజలో ఉండి ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికునిల పని చెయ్యాలని కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటు న్నాను అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు యువజన కాంగ్రెస్ నాయకులకి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నూతనగా ఎన్నికైన మండల ఉపాధ్యక్షులు గోల్కొండ నాగరాజ్ ఎలగొండ చిరంజీవి అధికార ప్రతినిధి చెట్కూరి రాజ్ కార్యదర్శికిషన్ బద్రి కోశాధికారి ఈరగోని రాజు అమరేందర్ సోషల్ మీడియా ఇన్చార్జ్ బలగు నీలేష్ తిరుమలాపూర్ యూత్ అధ్యక్షుడు కాల్వచర్ల రాంబాబు చల్లగారీగ యూత్ అధ్యక్షులు కట్ల మహేష్ జడలు పేట యూత్ అధ్యక్షులు మెరుగు వెంకటేష్ గోపాలపురం యూత్ అధ్యక్షులు పిసరి రాజేష్ దూద్ పల్లి యూత్ అధ్యక్షులు పోశాల కుమార్ వెంచరామీ యూత్ అధ్యక్షులు అందుగుల రాజు భావుసింగ్ పల్లె జయ్యారపూ సతీష్ మరియు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి డాన్స్ పోటీల్లో తెలంగాణ గ్రామర్ స్కూల్ విద్యార్థుల సత్తా

**ఫోక్, క్లాసికల్ డాన్స్ విభాగాల్లో తెలంగాణ గ్రామర్ స్కూల్‌కు ఘన విజయం**

**హైదరాబాద్ వేదికపై మెరిసిన తెలంగాణ గ్రామర్ స్కూల్ ప్రతిభావంతులు**

**"ప్లానెట్ ఐ" డాన్స్ కాంపిటిషన్స్‌లో తెలంగాణ గ్రామర్ స్కూల్ విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు**

**డాన్స్‌లో దుమ్మురేపిన తెలంగాణ గ్రామర్ స్కూల్ విద్యార్థులు**

**సాంస్కృతిక రంగంలో తెలంగాణ గ్రామర్ స్కూల్ మరో మైలురాయి**

**రాష్ట్రస్థాయిలో అవార్డులు సాధించి స్కూల్‌కు కీర్తి తెచ్చిన విద్యార్థులు**

**రాష్ట్ర స్థాయి డాన్స్ పోటీల్లో తెలంగాణ గ్రామర్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ**




**కల్లూరు, మే 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** హైదరాబాద్‌లోని భాస్కర ఆడిటోరియం లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి "ప్లానెట్ ఐ డాన్స్ కాంపిటిషన్స్"లో తెలంగాణ గ్రామర్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పలు బహుమతులు సాధించారు.ఫోక్ డాన్స్ విభాగంలో విద్యార్థినులు ఎం. నిత్య శ్రీ, డి. చార్విక సాధ్య ప్రథమ స్థానం సాధించి స్కూల్‌కు గర్వకారణంగా నిలిచారు. అలాగే క్లాసికల్ డాన్స్ విభాగంలో విద్యార్థిని ఐషిని రెడ్డి ద్వితీయ స్థానం సాధించి తన నృత్య ప్రతిభను చాటుకుంది. ఈ విజయాలతో తెలంగాణ గ్రామర్ స్కూల్ రాష్ట్ర స్థాయిలో మరోసారి తన ప్రత్యేక గుర్తింపును నిలబెట్టుకుంది. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహం కలిసి ఈ విజయానికి దోహదపడ్డాయని స్కూల్ యాజమాన్యం పేర్కొంది. స్కూల్ చైర్మన్ ఎస్.కె. జనీమియా, వైస్ చైర్మన్ పసుమర్తి చంద్రరావు, ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే డాన్స్ మాస్టర్ ఆర్.కే. శివ మరియు తెలంగాణ డాన్సర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సంగెపు గోపి విజేతలను ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ గ్రామర్ స్కూల్ తరఫున విజేతలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# బౌద్ధధమ్మ 'పథం'లో బాల్యానికి సరికొత్త సంప్రదాయం



**ప్రజ్ఞ - శీల - కరుణ విలువలతో పట్టు వస్త్రాలంకరణ, పంచెకట్టు వేడుక**

**అశోకుని ఆచరణ - అంబేద్కర్ ఆలోచనల స్ఫూర్తితో కుటుంబాల వినూత్న సంబరం**

**పవిత్ర బౌద్ధ శ్లోకాల మంత్రోచ్ఛారణలతో ఆశీర్వచనాలు అందించిన డి.పి.ఎస్ యూతాఫతి తోకల సంజీవ్, దమ్మాచారి వివేక్ సామ్రాట్‌లు**

**ఖమ్మం ప్రతినిధి, మే 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** "నమోతస్స భగవతో అరహతో సమ్మా సంబుదస్స" అనే బుద్ధ వందనాలతో ప్రారంభమైన పట్టు వస్త్రాలంకరణ - పంచెకట్టు వేడుక ఖమ్మం నగరంలో బౌద్ధ సంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబించింది. 'నమోతస్స భగవతో అరహతో సమ్మా సంబుదస్స !' అనే పవిత్ర బౌద్ధ శ్లోకాల మంత్రోచ్ఛారణల మధ్య పూటుకూరి దామోదర్ - కళ్యాణి దంపతుల చిన్నారులు అపూర్వ, పల్లవి, సామ్రాట్ హర్షదర్ ల పట్టు వస్త్రాలంకరణ, పంచెకట్టు వేడుక బౌద్ధ సాంప్రదాయంలో అత్యంత వైభవంగా, హృద్యంగా సాగింది. ఈ కార్యక్రమం కేవలం కుటుంబ వేడుకగానే కాకుండా, మానవీయ విలువలను సమాజానికి చాటిచెప్పే ఆధ్యాత్మిక - సాంస్కృతిక సందేశంగా నిలిచింది. స్థానిక టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన ఈ వేడుకను డి.పి.ఎస్. యూతాఫతి తోకల సంజీవ్, దమ్మాచారి వివేక్ సామ్రాట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. చిన్నారుల జీవితంలో కొత్త దశకు నాంది పలికే ఈ వేడుకను బౌద్ధ ధర్మంలోని ప్రజ్ఞ (జ్ఞానం), శీల (సద్గుణాలు), కరుణ (దయ) అనే మూడు ప్రధాన విలువలతో అనుసంధానించడం విశేషం. సాంప్రదాయ వేడుకల్లో సాధారణంగా కనిపించే ఆడంబరాలకు భిన్నంగా, ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు పిల్లలకు అంబేద్కర్, బుద్ధుని ఆలోచనలను పరిచయం చేసే పుస్తకాలు, బౌద్ధ ధర్మానికి సంబంధించిన విగ్రహాలు, చిత్రపటాలను బహుమతులుగా అందజేశారు. జ్ఞానం, సమానత్వం, మానవత్వం వంటి విలువలు బాల్య దశ నుంచే అలవర్చుకోవాలనే సందేశం ఈ వేడుక ద్వారా స్పష్టమైంది. అశోక చక్రవర్తి ఆచరణ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం హాజరైన వారిని ఆలోచింపజేసింది. పిల్లల భవిష్యత్తు కేవలం విద్యతోనే కాకుండా మంచి విలువలు, మానవీయ దృక్పథంతో నిర్మితమవుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. సమాజంలో మానవత్వం, సమానత్వం, శాంతి విలువలను పెంపొందించే బౌద్ధ ధమ్మ పథంలో సాగిన ఈ పట్టు వస్త్రాలంకరణ - పంచెకట్టు వేడుక కుటుంబ వేడుకలకు ఒక కొత్త దిశను చూపిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టీజీవోస్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, జిల్లా బాధ్యులు మోదుగు వేలాద్రి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్, జిల్లా అధ్యక్షుడు రంజాన్, కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సలీమ, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, కొరకొప్పుల రాంబాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాజు, కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొని చిన్నారులకు ఆశీర్వాదాలు అందజేశారు.

# స్మశాన వాటిక భూమిని కబ్జా నుంచి రక్షించాలి..

**● ఆర్డీవోకు ఫిర్యాదు చేసిన ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు...**




**కరీంనగర్ టౌన్ మే 29(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని సర్వే నంబర్ 53లో ఉన్న స్మశాన వాటిక భూమిని కబ్జా ప్రయత్నాల నుంచి రక్షించాలని కోరుతూ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (AIFB) కరీంనగర్ జిల్లా కమిటీ నాయకులు ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ నగర్ పరిధిలో ఉన్న స్మశాన వాటిక స్థలాన్ని కొంతమంది అక్రమంగా ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల అవసరాలకు ఉపయోగపడే ఈ భూమిని కాపాడాలని, వెంటనే పూర్తి స్థాయి విచారణ చేపట్టి అక్రమ కబ్జాలను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదును స్వీకరించిన కరీంనగర్ ఆర్డీవో సంబంధిత అంశంపై విచారణ జరిపించాలని జిల్లా సర్వేయర్‌తో పాటు కరీంనగర్ అర్బన్ తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. స్మశాన వాటిక భూముల పరిరక్షణలో అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# మల్లంపల్లిలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు



**మల్లంపల్లి మండల ప్రతినిధి మే 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** మల్లంపల్లి మండలంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీల సంక్షేమానికి గ్రామ సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఈరోజు అనగా 29-05-2026న మండల పరిధిలో పనిచేస్తున్న సుమారు 500 మంది ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసి అభినందనలు పొందారు.సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు ప్రతిరోజూ ఉపాధి హామీ పనులను పరిశీలిస్తూ కూలీల సమస్యలను తెలుసుకొని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తూ పరిష్కారానికి కృషి చేస్తున్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో కూలీలకు గరిష్ట వేతనాలు అందేలా ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తూ, పనికి తగ్గట్టుగా కూలీలకు రూ.300 నుండి రూ.307 వరకు కూలి అందేలా చర్యలు తీసుకుంటున్నారు.అదేవిధంగా రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని, వారి వ్యవసాయ భూముల్లో కుంటల పూడికతీత పనులను ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టించి రైతులకు ఉపయోగపడే విధంగా పనులను ప్రారంభించారు.ఎండకాలంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో కూలీలు ఉదయం తొందరగా పనికి వచ్చి ఉదయం 10 గంటలలోపు పనులు ముగించుకొని వెళ్లాలని సూచించారు. కూలీలకు తాగునీరు, మజ్జిగ వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తూ వారి ఆరోగ్యంపై కూడా శ్రద్ధ చూపుతున్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ & మెడికల్ సెల్ వింగ్ చైర్మన్ డాక్టర్ రవిబాబు, జిల్లా జనరల్ సెక్రటరీ కాగితోజు దేవేంద్ర చారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ చిట్టి రెడ్డి రామ్ రెడ్డి, మర్జ రాజేశ్వరరావు, ల్యాద లక్ష్మణ్, ఫీల్డ్ అసిస్టెంట్ కొగిల శ్రీను, వార్డ్ మెంబర్ కొంగరి నరేందర్, దయ్యాల కవిత, చిన్నబోయిన కవిత, జింక వేణు, తాళ్లపల్లి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాల పునాదులపై నిలిచిన ఉపాధ్యాయ ఉద్యమం

**● నాటి త్యాగాల స్ఫూర్తితోనే రేపటి పోరాటాలు!**

**● టీపీటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవంలో సీనియర్ నాయకుల స్ఫూర్తిదాయక సందేశం**

**● ఐక్య ఉద్యమాలే ఉపాధ్యాయుల భవిష్యత్తుకు భరోసా అని పిలుపు**

**ఖమ్మం ప్రతినిధి, మే 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఉపాధ్యాయ హక్కుల సాధన కోసం తమ జీవితాలను అంకితం చేసిన మహోన్నత నాయకుల త్యాగాలను నేటి తరం ఎన్నటికీ మరవకూడదని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) సీనియర్ నాయకులు పిలుపునిచ్చారు. సంఘాల బలోపేతం, ఉపాధ్యాయుల సంక్షేమం, ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం సాగిన ఉద్యమాల చరిత్రను గుర్తు చేస్తూ, భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చేలా జరిగిన ఈ సమావేశం భావోద్వేగభరితంగా సాగింది. టీపీటీఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏపీటీఎఫ్ కాలంలో పనిచేసిన సీనియర్ నాయకులు శుక్రవారం జూమ్ వేదికగా నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొని ఉద్యమ చరిత్రను, నాయకుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ వ్యవస్థాపకులు బి. లక్ష్మయ్య, చల్ది బాబురావు, సాధినేని పూర్ణచంద్రరావు, శ్రీమతి చూడామణి, కె. రామ్మోహన్ తదితరులు మాట్లాడారు.ఉపాధ్యాయులు సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు సైతం ఒకప్పుడు ఉద్యమాల ద్వారానే సాధ్యమైందని వారు గుర్తు చేశారు. చెన్నుపాటి, సింగారాజు వంటి మహనీయుల త్యాగాలతో నిర్మితమైన ఉద్యమ వారసత్వం లక్షలాది మంది ఉపాధ్యాయులకు అండగా నిలిచిందని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత టీపీటీఎఫ్‌గా రూపాంతరం చెందిన ఈ ఉద్యమం ఉపాధ్యాయుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూనే ఉందన్నారు.ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, సమాన విద్యా అవకాశాలు, కామన్ స్కూల్ విధానం సాధన వంటి లక్ష్యాల కోసం ఉపాధ్యాయ సంఘాలు మరింత చైతన్యవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విద్యారంగంలో వస్తున్న మార్పులను గమనిస్తూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంలో టీపీటీఎఫ్ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని సూచించారు.అలాగే సంఘాలలో ప్రశ్నించే నాయకత్వం తగ్గిపోవడం, సమస్యల పరిష్కారంపై దృష్టి సడలడం వల్ల ఉపాధ్యాయులు సంఘాలకు దూరమవుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తిగత లేదా రాజకీయ పరిమితులకు అతీతంగా, ఉపాధ్యాయుల దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం ఐక్య ఉద్యమాల దిశగా అడుగులు వేయాల్సిన సమయం వచ్చిందన్నారు. సంఘ బలోపేతానికి దూరదృష్టి కలిగిన నాయకత్వం అవసరమని, కార్యకర్తలే సంఘానికి అసలైన బలం అని పేర్కొన్నారు. త్యాగాలు, సేవా భావం, ప్రజాస్వామ్య విలువలతో నిర్మితమైన ఉపాధ్యాయ ఉద్యమ వారసత్వాన్ని కాపాడుతూ, భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపైనా ఉందని స్పష్టం చేశారు. ఉపాధ్యాయ ఉద్యమాల చరిత్రను స్మరించుకుంటూ, భవిష్యత్ పోరాటాలకు దిశానిర్దేశం చేసిన ఈ సమావేశం సంఘ కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వేణు, ఈజీఆర్ వెస్లీ, హనుమంతరావు, ఆదినారాయణ, కిషన్‌రావు, ఎన్. రవి, తిరుమల్, వసంతరావు, ఆర్. యాదగిరి, కురసం వెంకటేశ్వర్లు, బి. లక్ష్మీకుమార్, బి. హనుమంతు, సుధాకర్ రెడ్డి, వాసిరెడ్డి శేషగిరిరావు, ఎం. శంకర్రావు, చిరుమామిళ్ల రాంబాబు, జ్యోతి తదితర ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు.

